प्रेस प्रकाशनी പ്രസ്സ് റിലീസ്

भारतीय रिज़र्व बैंक
ഭാരതീയ റിസർവ് ബാങ്ക്

वेबसाइट : www.rbi.org.in/hindi
വെബ്സൈറ്റ് : www.rbi.org.in
ई-मेल/ ഇമെയിൽ : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
ആശയവിനിമയ വകുപ്പ്, കേന്ദ്ര കാര്യാലയം , ഷാഹിദ് ഭഗത് സിംഗ് മാർഗ് , ഫോർട്ട്, മുംബൈ- 400 001 फोन/ഫോൺ : 022 - 2266 0502

**తేది : 18 /07/2024**

# ది చంద్రాపూర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్,చంద్రాపూర్ మహారాష్ట్ర పై భారతీయ రిజర్వు బ్యాంకు ఆర్థిక జరిమానా విధింపు.

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 56 మరియు సెక్షన్ 20 లోని అధికారణములలో పాటించవలసిన నిబంధనల ఉల్లంఘన జరిగినందున, ది చంద్రాపూర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్,చంద్రాపూర్ మహారాష్ట్ర పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేదీ 8 జులై 2024 ద్వారా రు 2.50 లక్షలు (అక్షరాల రెండు లక్షల ఏభై వేల రూపాయలు మాత్రమే ) ఆర్థిక జరిమానా విధించడమైనది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)(ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది. ఈ బ్యాంకులో 31 మార్చ్ 2022 ఆర్థిక పట్టికల ఆధారంగా జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) వారు చట్టబద్ధ తనిఖీ నిర్వహించారు. ఆ తనిఖీ లో, భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలను, ఈ బ్యాంకు పాటించలేదని గమనించి, తత్సంబంధిత పత్రములను పరిశీలించి, సదరు ఆదేశాలను ఉల్లంఘించినందులకు గాను ఈ బ్యాంకుపై జరిమానా ఎందుకు విధించకూడదో వివరణ ఇవ్వవలసినదిగా నోటీసు ఇవ్వడమైనది. ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట,ఈ క్రింద తెలిపిన ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక జరిమానాను విధించడమైనది. “ బ్యాంకు డైరెక్టర్లకు ఋణ మంజూరీ విధానము .” ఈ చర్య భారతీయ రిజర్వు బ్యాంకు నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా అన్వయించుకోరాదు. మరియు, ఈ ఆర్థిక జరిమానా విధించడం వలన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పై భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకునే ఏ ఇతర చర్య పై ప్రతికూల ప్రభావం చూపదు.

**పునీత్ పంచోళీ**
**చీఫ్ జనరల్ మేనేజర్**

**పత్రికా ప్రకటన 2024 -2025 /726**